PRGI NO: TGTEL/25/A2356


# మేకార్తి దినపత్రిక

ఆదివారం 21-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 109 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## ఆ వీడియో మాయలో పడొద్దు: రాజ్యసభ ఎంపీ సుధామూర్తి

- సుధామూర్తి హెచ్చరిక: సోషల్ మీడియాలో తన పేరుతో వస్తున్న పెట్టుబడి వీడియోలు 'డీప్‌ఫేక్' (నకిలీ) అని రాజ్యసభ ఎంపీ సుధామూర్తి స్పష్టం చేశారు.
- పెట్టుబడుల స్కామ్: అధిక రాబడుల కోసం కొన్ని సంస్థల్లో పెట్టుబడి పెట్టాలని, తద్వారా నెలకు రూ.10 లక్షల వరకు సంపాదించవచ్చని ఆ వీడియోలో ఆమె చెబుతున్నట్లుగా సృష్టించారు.



2లో

## 'ఎక్స్'లో మోదీ హవా..

### టాప్ టెన్ పోస్టుల్లో 8 ప్రధానివే



- సోషల్ మీడియాలో ప్రధాని మోదీ హవా: గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్‌లు పొందిన మొదటి 10 ట్వీట్లలో 8 ప్రధాని మోదీవేనని 'ఎక్స్' సంస్థ వెల్లడించింది.
- నెంబర్ వన్ ట్వీట్: రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని భగవద్గీత (రష్యా ఎడిషన్) బహుమతిగా ఇచ్చిన పోస్టు 6.7 మిలియన్ల వ్యూస్, 2 లక్షలకు పైగా లైకులతో మొదటి స్థానంలో నిలిచింది.

2లో

## శబరిమల బంగారం చోరీ కేసు..

### ఈడీకి అప్పగింత

తిరువనంతపురం: శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. ఈ సందరరేగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది.

పేజి 2లో







## ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పేజి 2లో

## రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం




రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది.

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది.

వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల నిర్వహణకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. ఈ ఎన్నికల ద్వారా పదవులు పొందిన వారి పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. వారి పదవి కాలాన్ని ఆరు నెలల పొడిగించింది. తాజాగా పాలకవర్గాలను రద్దు చేసింది.

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

### అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు



2లో

## జగన్ బంధువు అర్జున్‌రెడ్డిని విచారించిన పోలీసులు



2లో

## జగన్‌కు యువతపై ఇంత ద్వేషమా?: మంత్రి లోకేశ్





అమరావతి: ఐటీ పెట్టుబడులు, యువత ఉద్యోగాలపై వైకాపా కుట్ర చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వా వంటి సంస్థలపై కోర్టులో వైకాపా పిల్ వేసిందన్నారు. తాజాగా రహేజా ఐటీ పార్కుపైనా పిల్ దాఖలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హరీశ్‌రావు పెద్ద మనసు..

### పేద విద్యార్థిని కోసం ఇంటిని తాకట్టుపెట్టి..!

- మాజీ మంత్రి హరీశ్‌రావు ఉదారత: పీజీ వైద్యవిద్య చదువుతున్న ఒక పేద విద్యార్థిని కోసం హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు.
- విద్యార్థిని మమత చదువు కోసం బ్యాంక్ రుణం కావాల్సి రాగా, సిద్దిపేటలోని తన సొంత ఇంటిని ఆయన తనఖా పెట్టారు.
- మమత చదువుకు ఏడాదికి రూ.7.50 లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంది. ఆస్తి పూచీకత్తు ఉంటేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేయడంతో ఈ నిరయం తీసుకున్నారు.



సిద్దిపేట: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు. పీజీ వైద్యవిద్య చదువుతున్న ఓ పేద విద్యార్థినికి రుణం కోసం తన ఇంటిని తనఖా పెట్టారు. విద్యార్థిని మమత చదువు కోసం ఏటా రూ.7.50 లక్షలు చెల్లించాలని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఏదైనా ఆస్తి తనఖా పెడితేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని హరీశ్‌రావు ద ృష్టికి మమత, ఆమె తండ్రి రామచంద్రం తీసుకెళ్లారు. దీంతో ఆయన సిద్దిపేటలోని తన ఇంటిని తనఖా పెట్టి రూ.20 లక్షల విద్యారుణం ఇప్పించారు. విద్యార్థిని హాస్టల్ ఫీజు కోసం రూ.లక్ష నగదు అందజేశారు.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

- 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ
- సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



2లో

# సంపాదకీయం

## హే రామ్ పని హక్కు పాలకుల దయా

ఇది భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం. మరీ ముఖ్యంగా గ్రామీణ పేదలకు చెడురోజులు దాపురించాయి. 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (క్లుప్తంగా ఉపాధి హామీ) స్థానంలో మోదీ ప్రభుత్వం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)' (క్లుప్తంగా జీ రామ్ జీ) బిల్లును ప్రవేశపెట్టింది. ఈ కొత్త బిల్లు, చట్టబద్ధమైన పనిహక్కును కేంద్ర ప్రభుత్వ సంకల్పంపై ఆధారపడ్డ ఒక విచక్షణాయుతమైన సహాయంగా తగ్గించివేసింది. హక్కు ఆధారిత పథకంను కూల్చివేసి దాని స్థానంలో నియంత్రిత ఉపాధి పథకాన్ని ప్రతిపాదించింది. రాజ్యాంగ విలువలు అయిన హుందా, జీవనోపాధి భద్రత, వికేంద్రీకరణను నిర్ణయాత్మకంగా కుదించివేసింది.

మహాత్మాగాంధీ మరొకసారి ఒక గాడ్సే చేతుల్లో ప్రతీకాత్మకంగా హతమయ్యారు. చట్టబద్ధమైన ప్రజల హక్కును రూపుమాపి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించే, నిర్వహించే పథకాన్ని ప్రవేశపెట్టడం యాదృచ్ఛిక పరిణామం కానేకాదు. 'ఉపాధి హామీ' పట్ల చాలా కాలంగా చూపుతున్న వ్యతిరేకతకు పరాకాష్ఠే జీ రామ్ జీ బిల్లు. ఈ వ్యతిరేకత 2014లోనే వ్యక్తమయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే పార్లమెంటులో 'ఒక మహావైఫల్యం'గా 'ఉపాధి హామీ'ని కొట్టివేశారు. తదాది కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ, లబ్ధిదారులకు వేతనాల చెల్లింపును జాప్యం చేస్తూ, టెక్నోక్రాటిక్ నియంత్రణలు విధిస్తూ ఇత్యాది చర్యలతో ఆ సంక్షేమ పథకాన్ని క్రమంగా నిరర్థకం చేస్తూ వస్తోంది. డిమాండ్ ఆధారిత 'ఉపాధి హామీ' పథకాన్ని బలహీనపరిచేందుకు ఒక దశాబ్దం క్రితం ప్రారంభమైన ప్రయత్నాలు 'జీ%–రామ్–జీ' బిల్లుతో పరిపూర్తి అయ్యాయి, సందేహం లేదు.

'ఉపాధి హామీ' పరివర్తనాత్మక శక్తికి, గ్రామీణ జీవనంలో అది సాధించిన మౌలిక మార్పులకు నేను ప్రత్యక్ష సాక్షిని. 2 ఫిబ్రవరి 2006న అనంతపూర్ జిల్లాలో 'ఉపాధి హామీ'ని నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తొట్టతొలుత ప్రారంభించినప్పుడు నేను అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉన్నాను. ఉపాధిని డిమాండ్ చేసే హక్కు, సకాలంలో వేతనాల చెల్లింపును డిమాండ్ చేసే హక్కు, వేతన చెల్లింపుల్లో జాప్యం జరిగిన పక్షంలో నష్టపరిహారం కోరే హక్కు, పనుల కేటాయింపు వాటి నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే హక్కు మొదలైనవి 'ఉపాధి హామీ' చట్టంలో ప్రధానాంశాలు. ఈ హక్కులను సంపూర్ణంగా గౌరవించే వ్యవస్థాగత నిర్మాణాలకు రూపకల్పన చేయడం నా ఉద్యోగ విధులకు ఒక సవాల్ అవడమే కాకుండా ఒక పరిపూర్ణ సంతృప్తిని కల్పించిన విధ్యుక్తధర్మ నిర్వహణ అది.

ప్రారంభించిన తొలిరోజుల్లోనే ఉపాధి హామీ పథకం ప్రభావశీలత స్పష్టంగా గోచరమయింది. నాటి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలోను సామాజిక తనిఖీల వ్యవస్థీకరణ గ్రామీణ శ్రామికుల సాధికారతకు విశేషంగా దోహదం చేసింది. ఆ శ్రామికులలో అత్యధికులు పేదలు, మహిళలు. అయినా 'ఉపాధి హామీ' తమకు కల్పించిన సాధికారతతో వారు అధికారులను ప్రశ్నించారు, అవినీతిని బహిర్గతం చేశారు, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేశారు. అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్యం అపూర్వంగా అమలయింది. తత్ఫలితంగా సామాన్య పౌరులు స్థానిక పాలనా నిర్ణయాలను ప్రభావితం చేశారు. నిజమైన స్వపరిపాలనను సాధించుకున్నారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 'ఉపాధి హామీ'కి ఎటువంటి మినహాయింపులు లేని మద్దతునిచ్చారు. అన్నివిధాలా ప్రోత్సహించారు. ఎటువంటి రాజీలకు తావులేకుండా ప్రజల హక్కులను పరిరక్షించారు. ఆ సంక్షేమపథకం పేదల జీవితాలలో శ్రేయో వెలుగులను నిండుగా ప్రసరించేలా చేశారు.

గత రెండు దశాబ్దాలలో 'ఉపాధి హామీ' తెలుగు రాష్ట్రాల గ్రామీణ జీవన పరిస్థితులను మౌలికంగా మార్చివేసింది. సామాన్యులకు జీవన భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన ఈ పథకం గ్రామీణ ప్రాంతాలలో కాయకష్టంతో బతికే కుటుంబాలకు ఏటా 100 రోజుల ఉపాధికల్పనకు హామీ పడింది. స్వల్పకాలిక వేతనాలు సమకూర్చడంతో పాటు మరెన్నో సత్ఫలితాలను సాధించింది. గ్రామీణ ఆదాయాలను పెంపొందించింది. జీవనోపాధికై పట్టణాలకు వలసపోవలసిన అగత్యాన్ని గణనీయంగా తగ్గించింది. మహిళలకు సాధికారత కల్పించింది. ఉమ్మడి ఆస్తులను సృష్టించింది. తద్వారా వ్యవసాయ సుస్థిరతకు విశేషంగా తోడ్పడింది.

తాత్కాలిక నిరుద్యోగిత కాలంలో నగదు ఆదాయానికి భరోసా కల్పించిన 'ఉపాధి హామీ' లక్షలాది కుటుంబాలకు ఆదాయవనరుగా సార్థకమయింది. ఆదాయ భద్రత సమకూరడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా లేని కాలంలో సైతం గ్రామీణ శ్రామిక జనుల వినియోగ వ్యయాలకు సుగమమార్గాన్ని కల్పించింది. పంట వైఫల్యాల వెతలను తట్టుకునే సామర్థ్యాన్ని గ్రామీణ కుటుంబాలకు కల్పించింది. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు తమ వేతనాల పెంపుదలకై భూస్వాములతో బేరమాడుకునే శక్తిని చట్టబద్ధంగా కల్పించింది. గతంలో అతి తక్కువ కూలితో శ్రమదోపిడీకి గురైన భూ వసతి లేని పేదలు– భూస్వాముల ఒత్తిళ్లను తట్టుకుని నిలబడేలా చేయడంలో 'ఉపాధి హామీ' ఇచ్చిన ఆసరా అంతా ఇంతా కాదు. ఇదే ప్రధానంగా గ్రామీణ కార్మిక మార్కెట్లను పేదలకు సానుకూలంగా చేసిందనడంలో సందేహం లేదు.

'ఉపాధి హామీ' స్థానంలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీ–రామ్–జీ వ్యవసాయ పనుల కాలంలో ఆ పథకం అమలును నిలిపివేసింది. దీనివల్ల వేతనాల పెంపుదలకై భూ వసతిలేని వ్యవసాయ కూలీలు, మహిళా శ్రామికులు, సన్నకారు రైతులు భూస్వాములతో బేరమాడే సామర్థ్యం సన్నగిల్లింది. గ్రామీణ శ్రామికులకు ఉపాధి అత్యవసరంగా ఉన్న కాలంలో వారికి ఆ ఉపాధికల్పన అవకాశాలను నిరాకరించడం ద్వారా వ్యవసాయ వేతనాలను భూస్వాములకు మాత్రమే అనుకూలంగా ఉండే పరిస్థితిని కొత్త బిల్లు కల్పించింది.

గ్రామీణ శ్రామికుల వేతనాలను పెంపొందించడంతో పాటు నీటి నిల్వ నిర్మాణాలు, సాగునీటి తటాకాలు, చెక్ డ్యామ్‌లు, నేల సంరక్షణ పనులు, తోటలు, గ్రామీణ రహదారులు మొదలైన సాముదాయిక ఆస్తులను కూడా 'ఉపాధి హామీ' విస్తృతంగా సృష్టించింది. నీటివసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో భూగర్భ జలాలను పునశ్శక్తిమంతం చేయడం, వ్యవసాయ బావుల పునరుద్ధరణకు తోడ్పడం ద్వారా అనావృష్టి రోజుల్లో సేద్యపు పనులు కొనసాగేందుకు 'ఉపాధి హామీ' తోడ్పడింది. తద్వారా ఆ సంక్షేమ పథక తక్షణ లబ్ధిదారులు ప్రయోజనం పొందడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు సుస్థిరత సాధిందేందుకు, వాతావరణ మార్పులను తట్టుకునేందుకు దోహదం జరిగింది.

'ఉపాధి హామీ' పనుల్లో మహిళలు అత్యధికంగా పాల్గొనడం ఆ పథక సార్థకతను నిర్వచించే మరొక ఘన విజయం. సమాన వేతనాలు, స్థానికంగా ఉపాధి లభ్యత మూలంగా మహిళలు మున్నెన్నడూ లేని విధంగా గ్రామీణ ఉత్పాదక కార్యకలాపాల్లో పాల్గొనేందుకు దారితీసింది. 'ఉపాధి హామీ' ఆదాయం స్వల్పమే అయినప్పటికీ తమ కుటుంబ వనరులపై మరింత నియంత్రణ సాధించేందుకు చాలా మంది గ్రామీణ మహిళలకు వెసులుబాటు కల్పించింది.

వికేంద్రీకరణకు ప్రాధాన్యమిస్తున్న డిమాండ్–ఆధారిత 'ఉపాధి హామీ' చట్టం స్థానిక స్వపరిపాలనను పటిష్ఠపరిచింది. స్థానిక అవసరాలకు ప్రాధాన్యమిచ్చి, వాటి ప్రాతిపదికన 'ఉపాధి హామీ' పనులకు ప్రణాళికలు రూపొందించి, వాటి అమలును పర్యవేక్షించడం వల్ల గ్రామ పంచాయత్‌ల పాలనా సామర్థ్యాలు మెరుగుపడ్డాయి. పాలనా వ్యవహారాలలో పారదర్శకత కూడా పెరిగింది. సామాజిక తనిఖీలు దృఢంగా ఉన్నచోట పాలనా వికేంద్రీకరణ మరింత మెరుగైన ఫలితాలను సాధించింది. కరువు పీడిత మండలాల్లో నీటి సదుపాయాలు మెరుగుపడ్డాయి. వ్యవసాయ ఉత్పత్తులను పొలం నుంచి మార్కెట్‌కు చేరవేసేందుకు రహదారుల నిర్మాణం జరిగింది. ఊరుమ్మడి అవసరాలను తీర్చే ఆస్తులు పెంపొందాయి.

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

మొదటి పేజీ తరువాయి

### అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు

భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా  కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు.  భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు.  కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం: డిప్యూటీ సీఎం భట్టి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి క ృషా?రావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారుల తమ అనుభవాల పంచుకున్నారు.

అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి క ృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందరరేగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

## జగన్ బంధువు అర్జున్‌రెడ్డిని విచారించిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి

గుడివాడ: క ృష్ణా జిల్లా గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో జగన్ బంధువు అర్జున్ రెడ్డి విచారణ ముగిసింది. అర్జున్ రెడ్డి, వైకాపా నాయకులు స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టినందుకు 2024లో సిరిగిరి అర్జున్ రెడ్డిపై కేసు నమోదు చేశామని గుడివాడ టు టౌన్ సీఐ హనీష్ తెలిపారు. ఇటీవల ఆయనకు 41ఏ నోటీసులిచ్చామని, కేసు విషయమై విచారించినట్టు చెప్పారు. తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు.

కొడాలి నాని అనుచరుడు అరెస్ట్

మరోవైపు వైకాపా నేత, మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుడు కూనసాని వినోద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నందున అతడిని గుడివాడ వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వినోద్ నుంచి రూ.50వేల నగదు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వైకాపా అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా జూద శిబిరాలు నిర్వహించినట్లు అతడిపై ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ఆ శిబిరాలు నిర్వహిస్తుండటంతో పోలీసులు వినోద్‌పై కేసు నమోదు చేశారు.

## అయ్యప్ప స్వాములకు బిక్ష

### అన్న ప్రసాదం నిర్వహించిన  అల్లం నవీన్





**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 20 ఎల్లారెడ్డిపేట**

శనివారం రోజున ఎల్లారెడ్డిపేటలో అల్లం నవీన్ ఇంట్లో పట్నం పూజ నిర్వహించి అయ్యప్ప స్వాములకు బిక్ష అన్నప్రసాదం జరిపించారు వారి కుటుంబానికి అయ్యప్ప ఆశీస్సులు స్వామియే శరణమయ్యప్ప స్వామియే శరణం అయ్యప్ప

## 'ఎక్స్'లో మోదీ హవా..

### టాప్ టెన్ పోస్టుల్లో 8 ప్రధానివే

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుకుగా ఉంటారు. విదేశాల సందర్శనలు, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను 'ఎక్స్'(%శ%) లో పంచుకుంటారు. తాజాగా ఎక్స్ నిర్వహించిన "మోస్ట్ లైక్డ్" సర్వేలో మోదీ హవా కొనసాగుతోంది. గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్‌లు పొందిన 10 ట్వీట్లలో 8 ట్వీట్లు ప్రధానివే ఉన్నట్లు సోషల్ మీడియా సంస్థ వెల్లడించింది. వీటిలో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు ప్రధాని భగవద్గీత (రష్యా ఎడిషన్)ను బహుమతిగా ఇచ్చిన పోస్టు 6.7 మిలియన్ల వ్యూస్, 2లక్షలకు పైగా లైకులతో మొదటి స్థానంలో ఉంది. మిగిలిన స్థానాల్లో పుతిన్ పర్యటనకు సంబంధించిన రెండు పోస్టులు, వేదమూర్తి దేవవ్రత్ గురించి చేసిన పోస్టు, అయోధ్యలో ధ్వజారోహణ పోస్టు, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్‌కు వివాహ శుభాకాంక్షలు చెప్పిన పోస్టు, టీ20 వరల్డ్ కప్‌లో భారత అంధ మహిళల క్రికెట్ జట్టు విజయం సాధించిన పోస్టు, ప్రధాని ఒమన్‌కు వెళ్లినప్పుడు అక్కడి ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పురస్కారం అందించిన పోస్టు ఉన్నాయి.

## ఆ వీడియో మాయలో పడొద్దు: రాజ్యసభ ఎంపీ సుధామూర్తి

మొదటి పేజీ తరువాయి

పలు సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని తాను సూచిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న వీడియో ఫేక్ అని రాజ్యసభ ఎంపీ సుధామూర్తి  పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టాలని తాను ఎప్పుడూ చెప్పనని.. ఇటువంటి డీప్‌ఫేక్ వీడియోల మాయలో పడొద్దని ప్రజలకు సూచించారు. వైరలైన వీడియో లో అధిక రాబడులు పొందడానికి తాను సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని సుధామూర్తి చెబుతున్నట్లు ఉంది. ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి స్క్రీన్‌పై కనిపిస్తున్న లింక్‌పై క్లిక్ చేయమని వీక్షకులను కోరుతున్నట్లు చూపిస్తోంది. "ఇప్పటికే చాలామంది పెట్టుబడిదారులు ఇందులో చేరి, నెలకు రూ.10 లక్షల వరకు సంపాదిస్తున్నారు. ఎక్కువ మంది దీనిలో చేరుతున్నందున రిజిస్ట్రేషన్లను నేటితో ముగిస్తున్నాం. అందుకే ఇందులో చేరాలనుకునేవారు వీడియో కింద కనిపిస్తున్న లింక్ ద్వారా వెంటనే చేరండి" అని సుధామూర్తి చెబుతున్నట్లు ఉంది.

మీకు ఓ వీడియో చూపిస్తాం.. మానవత్వం ఏమిటో చెప్పండి!

ఈ వీడియోపై సుధామూర్తి స్పందిస్తూ..డీప్‌ఫేక్ వీడియోలపై ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టాలని ఎవరికీ సూచించనని.. ఇటువంటి వీడియోలు చూసి ఎవరూ మోసపోవద్దని కోరారు. వాటి వెనక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## శబరిమల బంగారం చోరీ కేసు..

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టైన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫార్మేషన్ రిపోర్టు  నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బ ృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బ ృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు

నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## జగన్‌కు యువతపై ఇంత ద్వేషమా?: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ పెట్టారు."ఈ ప్రాజెక్టులతో ఏపీ యువతకు లక్షకు పైగా ఉద్యోగాలు అందించే అవకాశముంది. యువత భవిష్యత్తుపై జగన్‌కు ఇంత ద్వేషమెందుకు? రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు, ఉద్యోగాలను అడ్డుకోవాలనే ఆలోచన సబబా?" అని లోకేశ్ నిలదీశారు.

# ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కుట్ర

**- కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పికొడదాం**
**- ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలి**
**- ఉపాధి హామీ చట్ట సవరణ ప్రతులు దగ్ధం**
**- సిద్ధిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతుందని,ఆ కుట్రలను తిప్పికొట్టేందుకు సిపిఎం పోరాడుతుందని,ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో అన్నారు సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన విబి జి రాంజీ పేరుతో ఉపాధి హామీ పథకం పత్రాలను పాత బస్టాండ్ వద్ద దహనం చేశారు, ఈ సందర్భంగా వెంకట్ మావో మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు, ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న కుట్రలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఈ కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు, వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ అండ్ అజీవిక మిషన్ ( విబి- జి రాం జీ) అనే పేరుతో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అన్నారు, రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇది ఒక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు, సాధారణ పథకంగా దీనిని మారిస్తే ఈ పథకం కొనసాగవచ్చు లేదా రద్దు చేయవచ్చు అని అన్నారు, ఇప్పటివరకు వ్యవసాయ కార్మికుల



డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని( సప్లై ని బట్టి పనులు పెట్టడం) అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వేదం చేయడమేనని విమర్శించారు, కొత్త పథకంలో పని దినాలు 100 నుండి 125 రోజులకు పింఛనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్య పెట్టెందుకని అన్నారు. ఎం జి ఎస్ ఆర్ ఈజీఎస్ లో ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానపర్చడమేనని అన్నారు, ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందన్నారు, అంతేకాకుండా మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని వివరించారు,ఈ పథకం అమలుకు ఇప్పటివరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల రూపాయల భారాలను మోపుతుందన్నారు, ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో. చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్,అముదాలనర్సిరెడ్డి,పోలోజు శ్రీహరి,ఇప్పకాయల శోభ, తుప్పతి రాజు, నంగి మైస్సయ్య, గుండ్ర రవీందర్, యాదారం బ్రహ్మయ్య, కత్తుల నర్సింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా గెలిపించిన వార్డు సభ్యులకు కృత్ఞతలు.

**- లద్నూరు 9 వార్డు సభ్యులు పాకాల శోభ జాకబ్**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించిన వార్డు సభ్యులకు మండలంలోని లద్నూరు గ్రామ 9 వార్డు టి ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థి పాకాల శోభ జాకబ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రతి వార్డు సభ్యునికి కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ ఎన్నికల హామిలో సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన కాసర్ల రేణుక కనకరాజుతో కలిసి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఎల్లవేళల పరిష్కరించేందుకు కృషి కృషీ చేస్తానని అన్నారు.ఈ ఐదు సంవత్సరాలు మీ వెన్నంటే ఉండి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు పనిచేస్తానని అన్నారు.

# చేర్యాల ఎంఈఓ బైరా నరేందర్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల మండల విద్యాధికారిగా మండలంలోని వేచరేణి ప్రధానోపాధ్యాయులు బైరా నరేందర్ చేర్యాల మండల ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. బాధ్యతలు స్వీకరించే క్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రాథమిక , ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులు సమస్త ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు మండల ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ని ఉపాధ్యాయులందరూ అభినందించారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత






**- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి**
**- రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్**
**- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**
**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 20 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

**డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాం**

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మణ్, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్అండ్ బీ డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, విద్య శాఖా అధికారులు, ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం




**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

మండల ప్రాథమిక పాఠశాల పోతిరెడ్డిపల్లి లో తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి%శీ%గిరి కార్ కిషన్ అధ్యక్షులుగా వ్యవహరించారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశంలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగింది . విద్యార్థులు తమకు నచ్చిన వివిధ రకాల వంటకాలు తీసుకోవడం జరిగింది. విద్యార్థులు తెచ్చిన ఆహారపదార్థాలను ఒకరికొకరు పంచుకొని భుజించారు.ప్రధానోపాధ్యాలు మాట్లాడుతూ గుడ్లు,ఆకుకూరలు ,మొలకెత్తిన విత్తనాలు ,పప్పు, ప్రోటీన్స్ , మాంసకృత్తులు మనం తీసుకొనే ఆహారంలో ఉండాలని చెప్పారు.వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొంగల అయిల్ రెడ్డి, ఈగ ఆంజనేయులు, కర్రోల్ల విజయ్ కుమార్, రుద్రారం సంధ్యారాణి , స్వరూప, కవిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా చాలెంజ్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా చందనగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప భక్తులతో కలిసి మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి , గురుస్వామి సత్యం, ప్రసాద్ స్వామి.

నవతా రెడ్డి ప్రసాద్ స్వామి మాట్లాడుతూ మొక్కలు నాటే పవిత్ర కార్యక్రమం లో అయ్యప్ప స్వాములతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా చేపట్టాలని మొక్కలు పెట్టడమే కాదు వాటిని రక్షించే బాధ్యత కూడా మన యువతరం మీద ఉంది అన్నారు. రేపటి తరాలకు మనం ఇచ్చే ఆస్థి మంచి వాతావరణం అని అన్నారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, శ్రీకాంత్, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాజు, సునీత, అనంత్ రెడ్డి అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను అంగవైకల్యం నుంచి కాపాడుకుందాం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 20**




ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలందరికి ఈనెల 21వ తారీకున అనగా రేపు ఆదివారం పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి వాళ్లను శాశ్వత అంగవైకల్యం నుంచి కాపాడుకుందాం.డిసెంబర్ 21 పోలియో దినం సందర్భంగా అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరముల లోపు చిన్నారులకు బూత్ స్థాయిలో పోలియో చుక్కలు వేస్తారు. ఆరోజు పలు కారణాల వల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయినా పిల్లలకు తిరిగి ఈనెల 22,23 వా తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో బృందాలు పోలియో చుక్కలు వేసింది లేనిది పరిశీలిస్తారు.భారతదేశం పోలియో రహిత దేశం అయినప్పటికీ మళ్లీ పోలియో రాకుండా ఉండేందుకు తగు ముందు జాగ్రత్తల్ని తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

# పోలీస్ సిబ్బందితో పరేడ్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహించబడింది. సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్., ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్ హాజరై పరేడ్ను సమీక్షించారు.లి పరేడ్ సందర్భంగా సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం మెయింటెనెన్స్ పై అదనపు డీసీపీ పరిశీలించారు.పరేడ్ పోలీస్ సిబ్బందిలో ఫిట్నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద, వినయం, మరియు వృత్తి నైపుణ్యంతో వ్యవహరించడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని , ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ సత్వర స్పందన చూపాలని సూచించడమైనది.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు , రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ , విష్ణుప్రసాద్ , ధరణి మరియు ఎస్సై లు, సిబ్బంది హాజరవడమైనది.

# ఎంపీపీఎస్ శభాష్ గూడెం లో ఫుడ్ ఫెస్టివల్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శభాష్ గూడెం లో తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం లో భాగంగా ఆహార మహోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది దీనికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మరాఠీ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు తమకు నచ్చిన వివిధ రకాల వంటకాలు చేసుకుని వచ్చి ప్రదర్శించడం జరిగింది. ఈ ఉత్సవాలను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మానవునికి శక్తిని ఇచ్చే ఆహార పదార్థాలు పిండిపదార్థాలు అని,శరీరం పెరగడానికి ఉపయోగపడే ఆహార పదార్థాలు ప్రోటీన్లు అని,ఆరోగ్యంగా ఉండడానికి మరియు వ్యాధుల నుండి కాపాడుకోవాడానికి ఖనిజ లవణాలు,విటమిన్లు ఉపయోగ పడుతాయి కావున రోజు మనం తినే ఆహారం లో గుడ్లు,ఆకుకూరలు ,మొలకెత్తిన విత్తనాలు ,పప్పు, ప్రోటీన్స్ , మాంసకృత్తులు మనం తీసుకొనే ఆహారంలో ఉండే విధంగా చేసుకోవాలని చెప్పారు.ముఖ్య అతిథులుగా చేర్యాల మండల విద్యాధికారి బి.నరేందర్,నూతనంగా సర్పంచ్ మెరబోయిన శ్రీశైలం హాజరైన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పత్తిపాక మోహన్ బాబు,సోమారపు రేణుక, బండకింది స్వప్న, ఏ ఏ పీసీ చైర్మన్ జీ కనకలక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా .

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని తన నివాసం లో తెలంగాణ నర్సింగ్ %జీూజ% అద్వర్యం లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గోన్నారు. వేడుకలలో భాగంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేకంగా రూపొందించిన కేక్ ను మంత్రి కట్ చేశారు. ఏసుక్రీస్తు జన్మదినం ప్రేమ , ఐక్యత ను చాటే పండుగ అన్నారు. శాంతి , సేవాభావం , సహనం తో సమాజం లో ప్రజలందరూ జీవించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా తన సందేశం లో వెల్లడించారు.ఈ కార్యక్రమం లో చైర్మన్ సుజాత రాథోడ్ , అధ్యక్షులు శిరీష రాణి , సలహాదారులు నిర్మల , కోశాధికారిణి లక్ష్మి దేవి , కస్తూరి దేవి , కల్పన , శివ సాయి , విద్యాసాగర్ లు పాల్గోన్నారు .

# గూడూరు గ్రామ నూతన సర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించిన కేటీఆర్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 20 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చీటీ సునీత వెంకటనర్సింగ రావు మరియు ఉప సర్పంచ్ ప్రభాకర్ మరియు వార్డు సభ్యులు వంగూరి లావణ్య కిషన్, ఏదునూరు శ్రీలత శ్రీనివాస్, పొందుర్తి స్వాతి కళ్యాణ్, వంగూరి దిలీప్ తదితరులను లను శుక్రవారం రోజున సిరిసిల్లలోని తెలంగాణ భవన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నూతన పాలకవర్గాన్ని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ ను సన్మానించిన సందీప్ రెడ్డి



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరన్నపేట గ్రామంలో బి.ఆర్.ఎస్ యువ నాయకులు బంగారుగల్ల కిరణ్ కుమార్ ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా సామాజిక సేవకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి కిరణ్ ను ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించారు అని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు.. కార్యక్రమంలో గోనెపల్లి మహేష్, మీనుగు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి.

**– జి రామ్ జి ఉపాధి బిల్లును రద్దు చేయాలి.**
**– సిపిఎం ఆధ్వర్యంలో బిల్లు ప్రతుల దగ్ధం...**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 20
పుల్ల సాగర్ సిద్దిపేట రూరల్ రిపోర్టర్
సిద్దిపేట:కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన జి రామ్ జి బిల్లు వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లునుఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ డిమాండ్ చేశారు . శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సెంటర్ లో పార్లమెంటులో కొత్తగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కొత్త బిల్లును వ్యతిరేకిస్తూ బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని,ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు మార్చి జి రాంజీ పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రతి కుటుంబానికి100 రోజుల పని నుండి 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు అన్నారు.జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2005 లో సిపిఎం వామపక్ష పార్టీల మద్దతుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం, వామపక్ష



పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చే చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని అన్నారు. తక్షణమే జీ రామ్ జీ బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, సిద్దిపేట రూరల్ మండల కార్యదర్శి మామిడాల కనకయ్య, నాయకులు రవీందర్, కొండం సంజీవ్ కుమార్, బత్తుల అభిషేక్ భాను,శ్రీనివాస్,ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అనాధలకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి యువకులు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 20
ముస్తాబాద్
ఇటీవలే జరిగిన ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మట్ట వెంకటేశ్వర రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం పట్ల స్థానిక యువత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు గంభీరావుపేట మండలంలోని మా స్వచ్ఛంద సంస్థలో ఉంటున్నటువంటి పేదలకు ముస్తాబాద్ కి చెందిన బిజెపి యువకులు అక్కడ ఉంటున్న వృద్ధులకు అనాధలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముస్తాబాద్ మండలంలోనే మేజర్ గ్రామపంచాయతీ నీ భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం శుభసూచకం అన్నారు. నేటి నుండి ముస్తాబాద్ గ్రామపంచాయతీకి మంచి రోజులు వచ్చాయన్నారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ అండదండలతో మండలంలోని ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ముందు వరుసలో ఉంటాడన్నారు. గతంలో ఆయన ముస్తాబాద్ మండలంలో జెడ్ పి




టి సి గా ఉన్నప్పుడు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. అదే తరహాలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మొత్తంగా ఓ రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు మట్ట వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో మా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మలుగారి నర్సాగౌడ్ తో పాటు బీజేపీ మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,గంగాల రాజేష్, దీటి కిరణ్,రంజాన్ వెంకటేష్, దీటి రాహుల్,బండి ప్రశాంత్, అబ్రమేని అరుణ్ కుమార్,పర్స అఖిల్,లు పాల్గొన్నారు.

# జీపీ ఎన్నికల విజయవంతంపై ఇంచార్జి కలెక్టర్ కు శుభాకాంక్షలు

**మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ – 20 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను శనివారం ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయాల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జీపీ ఎన్నికల విజయవంతంపై ఇంచార్జి కలెక్టర్ కు శుభాకాంక్షలు

**మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ – 20 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను శనివారం ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయాల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చుంచనకోట సర్పంచ్ కు సన్మానం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం చుంచనకోట గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ గెలిచిన సందర్భంగా చేర్యాలలోని ఆత్మీయ మిత్రులచే సన్మానం చేయడం జరిగింది. శ్రీనివాసులు చుంచనకోట గ్రామ ప్రజలు మంచి నాయకుని ఎన్నుకున్నందుకు చుంచనకోట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో : మాలమనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్,రిటైర్డ్ ఎమ్మార్వో శ్రీరా%శీ% మల్లయ్య , యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన మాజీ వార్డు మెంబర్

మేకార్తి దినపత్రిక డిసెంబర్20 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

**సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన మాజీ వార్డు సభ్యురాలు పోతుల రాజవ్వ కుటుంబీకులు ....**



సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పోతుల రమేష్ ఉప సర్పంచ్ గుండెల్లి రాజు లను అదే గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు పోతుల రాజవ్వ కుటుంబీకులు ఘనంగా సత్కరించారు . శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోతుల రాజవ్వ కుటుంబీకులు పోతుల రాములు, శ్రీనివాస్, లత, మల్లేశం, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ రావును విచారిస్తున్న సజ్జనార్ సిట్

మేకార్తి దినపత్రిక,



టీజీ : సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు వేగం పుంచుకుంది. ఈ కేసు దర్యాప్తుకు ఏర్పాటైన హైదరాబాద్ సీపీ సజ్జనార్ సిట్ ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును విచారిస్తోంది. కేసు నమోదైన తర్వాత కీలక ఆధారాలైన హార్డ్ డిస్కులు, ఎలక్ట్రానిక్ డేటా, ఫోన్లు, ల్యాప్టాప్లు ఏం చేశారనే దానిపై ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈరోజు ఉదయమే పీఎస్కు చేరుకున్న సిట్ అధికారులు వారం రోజులపాటు విచారించనున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పికోడదాం

**- చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలి... చట్ట పరిరక్షణకు ఊరూరా ఉద్యమం**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
సంగారెడ్డిలో "ఉపాధి చట్ట సవరణ" ప్రతులు దహనం ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతుందని, ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు సిపిఎం పోరాడుతుందని, ఉపాదాన్ని చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో ఊరూరా ఉద్యమాన్ని చేపడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ అన్నారు. శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నూతనంగా తెచ్చిన "విబి-జి రాం జి పేరుతో ఉపాధి హామీ పథకం పత్రాలను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను రద్దు చేయాలన్నారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యుపిఎ ప్రభుత్వంపై వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావాన్ని కేంద్ర ప్రభుత్వం మారుస్తోందన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధి హామీ పథకానికి "రాంరాం" పలకనుందన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా పని హక్కుగా ఉన్న పాతచట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు. సాధారణ పథకంగా దీనిని మారిస్తే, ఈ పథకం



కొనసాగవచ్చు లేదా రద్దు చేయవచ్చు అన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ కార్మికుల డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని (సప్లయిని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. కొత్త పథకంలో పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనన్నారు. యంజిఎన్ఆర్ ఈజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమేనన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని చెప్పారు. అంతేకాకుండా మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని వివరించారు. ఈ పథకం అమలుకు ఇప్పటివరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల రూపాయల భారాలు మోపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు, నర్సింలు, నాయకులు యాదగిరి, క ృష?, అశోక్, సతీష్, రమేష్ గౌడ్, శివ, ఆశన్న గౌడ్, అంజగౌడ్ తది తరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి మరియు నారాయణఖేడ్ లో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
సంగారెడ్డి జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ , రిజిస్ట్రేషన్ మేళా డిసెంబర్ 20, 2025 నాడు నిర్వహించనున్నట్లు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అధికారి అమ ృత శ్రీ తెలిపారు. ఈ మేళా సంగారెడ్డి జిల్లా 2 చోట్ల లో కలెక్టరేట్ కాంప్లెక్స్ నందు,గజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మరియు నారాయణఖేడ్ లో వెంకటేశ్వర సినిమా థియేటర్ నందు,ఉదయం 10.00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించబడుతోందనీ తెలిపారు.
ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాల కొరకు సంప్రదించవలసిన మొబైల్ 9908978790, 9985600602

# ఎస్ఐబిఎస్ అకాడమీ 10వ వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
కరీంనగర్ నగరంలోని ఎస్ఐబిఎస్ అంతర్జాతీయ బ్యూటీ అకాడమీ 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి



అవకాశాలు కల్పించడంలో నైపుణ్య శిక్షణ కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐబిఎస్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకురాలు స్వప్న రావు, వారి మిత్రబ ృందం పాల్గొన్నారు.

# వెన్నుపోటు రాజకీయాల వల్లే పార్టీ కి నష్టం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**- ఏ.ఐ.సి.సి,పీసీసీ,క్రమశిక్షణ సంఘం ఫిర్యాదు చేస్తా**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కాంగ్రెస్ జండా మోసిన కార్యకర్తలకు నష్టం వాటిళ్ళిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నంది హిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలో ని 140 గ్రామపంచాయతీ స్థానాలకు ఇటీవల జరిగిన గ్రామసర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికలలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన పై



ప్రజలు తమ సంత ృప్తిని ఓటురూపకంగా తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ మద్దతు తెలిపిన ఓటర్లకు,ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో 51 శాతం బీసీలను బరిలో దించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో 35.09 శాతం పెరిగిందన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15-20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కారణం గా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం జరిగిందని ఆరోపించారు.
ఈ విషయమై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ హైకామాండ్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే గా నాపై, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జారిప కోపం ఉంటే ప్రత్యేక్షంగా చూసుకోవాలనికాంగ్రెస్ పార్టీకి విధేయులుగా జండా మోసిన కార్యకర్తలను టార్గెట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేసేవాళ్ళతీరును కాంగ్రెస్ పార్టీ మేధావులు,ప్రజలుగమనిస్తున్నారని,సీనియర్ నాయకులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, క సభ్యులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పంచకోటి సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా దివ్య మహా పడిపూజ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20



హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీలో పంచకోటి సంతోష్ గురుస్వామి 18వ పడి సందర్భంగా గురువారం రాత్రి దివ్య మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కన్నన్డొరై రాజు, కే. వెంకట్రావు, ఉపేందర్ గురుస్వాముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కన్నుల పండువగా జరిగింది. అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. కన్య స్వాములు స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప అంటూ పేట తుళ్ళితో ఆడి పాడుతూ భక్తులను అలరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ పదునెట్టు పడిని పంచకోటి సంతోష్ గురుస్వామి వెలిగించారు. రంగురంగుల అలంకరణలతో దివ్య వైభవంగా సాగిన ఈ మహా పడిపూజ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, నాన్ అయ్యప్ప భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇంద్రేశంలో పరిశుద్ధానికి కొత్త ఊపిరి. 56 మంది కార్మికులకు యూనిఫాములు.

# ప్రతి వార్డుకు చెత్త రిక్షాలు నూతన బస్ స్టేషన్ ప్రారంభం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 56 మంది పారిశుధ్య కార్మికులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కార్మికుల భద్రత, గౌరవం పెంపొందించే దిశగా ఇటువంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుకు చెత్త సేకరణ రిక్షాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, చెత్తను నిర్దిష్టంగా సేకరించే విధానానికి సహకరించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ప్రయాణికుల సౌకర్యార్థం మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నూతన బస్ షెల్టర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ బస్ షెల్టర్లు ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంతో పాటు పట్టణానికి



మరింత అభివ ృద్ధి ముఖచిత్రాన్ని అందిస్తాయని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డీఈ వెంకటరమణ, సీఐ వినాయక్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామేశ్వరం బండలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ రామేశ్వరం బండ గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి ప్రిథ్వీరాజ్ గారు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి క ృపతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ జాతర ప్రజల మధ్య ఐక్యతను, భక్తిని, సాంస్క ృతిక విలువలను మరింత బలపరుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతిరెడ్డి గారు, శంకర్ గారు, రాచమల్ల కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సీఎం, జాతీయ ఆర్చరీ కమిటీ బ ృందాన్ని సన్మానించిన తిరుమల్ గౌడ్..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20
జారండ్ మాజీ ముఖ్యమంత్రి, జాతీయ ఆశ్చర్య అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్ ముండాతో పాటు జాతీయ, రాష్ట్ర అర్చరీ కమిటీ బ ృందాన్ని శుక్రవారం దోమకొండ గడికోటలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు, కామారెడ్డి జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తీగల తిర్మల్ గౌడ్ సన్మానించారు. హైదరాబాద్లో గురువారం జాతీయ అర్చరీ పోటీలు ముగిసిన అనంతరం దోమకొండ గడీ కోటలో సంస్థానాధీశుల వారసులు కామినేట్ అనిల్ కుమార్ ఆహ్వానం మేరకు రాత్రి వారందరూ బస చేశారు. శుక్రవారం ఉదయం వారందరూ గడి కోట సందర్శన సమయంలో తిర్మల్ గౌడ్, వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సీఎం అర్జున్ ముండా దంపతులతో పాటు జాతీయ అర్చరీ డైరెక్టర్ ప్రీమిలేయర్ కామినేని అనిల్ కుమార్, జాతీయ అర్చరీ కమిటీ ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి, గురుం, కోశాధికారి జోరిస్ పాల్, సుమంత్ మహతి, అరవింద్, ఒలంపిక్



ఛాంపియన్ ప్లేయర్ డోలా బెనర్జీ లతోపాటు పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో దోమకొండ ఆర్చర్ అకాడమీ కోచర్ ప్రతాప్ దాస్, గడికోట ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జి, స్థానిక నాయకులు కుమ్మరి రాజు, నయీం తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా సమ్మక్క సారక్క జాతర అభివృద్ధి పై సమీక్షా చేయడం జరిగింది,



ఈరోజు న్యూఢిల్లీ కేంద్రంలో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ గారి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి వర్యులు జి కిషన్ రెడ్డి గారిని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రావాలి అని కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది మరియు మేడారం జాతరకు కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయాలని కోరగా జాతరకు వస్తామని కేంద్ర నిధులు కూడా కేటాయిస్తామని మ్యూజిమ్ అభివృద్ధి గిరిజన సాంస్కృతి పరిరక్షణ కు ప్రతేక కారియచరణ బాద్రాచలం టూ మేడారం మరియు కాళేశ్వరం వరకు రోడ్డు అభివృద్ధి, సమ్మక్క సారక్క యూనివర్సిటీ కి నిధులు మంజూరు మేడారం లో కేంద్ర విద్యాలయం %ఠ్ఝు% లకు నిధులు మంజూరు చేస్తూ గిరిజనుల అభివృద్ధి కి సమ్మక్క సారక్క జాతర అభివృద్ధి గిరిజన సంక్షేమ ద్వారా మరియు టూరిజం హెరిటేజి అభివృద్ధి చేయునట్టు కేంద్ర మంత్రి గారు జి కిషన్ రెడ్డి గారు తెలియజేసినారు మరియు మేడారం అభివృద్ధి పనులు పై పూజారి మరియు జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా నాయకులతో చేరిచ్చినారు కేంద్రప్రభుత్వం కేటాయించి నిధులు సాధువినయోగం చేసుకోవాలి అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం జిల్లా ఉపాధ్యకులు భారతపురం నరేష్ మందాల లవన్ కుమార్ జిల్లా కార్యదర్శి ఆదివాసి రాష్ట్ర నాయకులు పోదెం రవీందర్ మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్ వనవాసి కళ్యాణ్ పరిషత్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**– బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృషారెడ్డి**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పనిచేస్తున్న ప్రభుత్వ మాతా,శిశు ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాయని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృషా?రెడ్డి అన్నారు. ప్రసూతి సేవల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక భారం మోసుకోకుండా ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలను ఆశ్రయించాలని ఆయన సూచించారు. శుక్రవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన రాగంపేట గ్రామ వార్డు సభ్యురాలు, యువ న్యాయవాది గసికంటి సోనియా,కుమార్ దంపతులను ఆయన సందర్శించి అభినందించారు. డబుల్ పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి జానపద పాటల రచనలో గుర్తింపు పొందిన సోనియా ప్రభుత్వ వైద్యంపై నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరగడం సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ సందరరేగా కృషా?రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకుంటూ ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నారని చెప్పారు. అదే మార్గంలో విద్యావంతులు, యువత ముందుకు వచ్చి సామాన్య ప్రజలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. గత ఆరేళ్లలో చొప్పదండి, కరీంనగర్, హుజురాబాద్ ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రధాన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎస్ఆర్ తదితర నిధుల ద్వారా సుమారు రూ.15 కోట్ల విలువైన వైద్య పరికరాలు, అంబులెన్సులు, బెడ్లు, కిట్లు అందజేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లా ఆరోగ్యశాఖకు కోట్ల రూపాయల నిధులు రావడం ఆనందకరమని పేర్కొన్నారు. జిల్లాలోని పరిశ్రమలు, దాతలు, ప్రజాప్రతినిధులు ఇదే బాటలో ఆసుపత్రులకు సహకరించాలని కోరారు. అనంతరం గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రంలో నిరంతరం సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ సందరరేగా వైద్యురాలు అరుణ మాట్లాడుతూ, 24 గంటల గైనకాలజిస్టులు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందని, ఎలాంటి సంకోచం లేకుండా ప్రజలు చొప్పదండి లేదా గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొగిలి మహేష్, నాయకులు రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, ఉడుత రాము, గసికంటి విశేష్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది శోభ, రమ్యశ్రీ, రాజేశ్వరి, శారద, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ లో వృద్ధుడి అదృశ్యం.

**– మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20



వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల గడ్డం బాల మల్లు ( 60) ఊరు నుండి తనకొడుకు గడ్డం వంశీ నీ చూడడానికి జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధిలోని డెంటల్ కాలేజీ దగ్గర నివాసం ఉంటున్న కొడుకు దగ్గరికి వచ్చాడు. ఈనెల 18వ తేదీన బాలమల్లు తన సోదరి కిష్టవ్వ ను చూడడానికని బాలాజీ నగర్కు వెళ్లాడు. ఈ మేరకు కిష్టవ్వ కొడుకు సురేష్ వంశీ కి ఫోన్ చేసి బాలమల్లు రాలేదని తెలిపాడు. బాలమల్లు కోసం బంధువులు చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు వంశీ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 32వ పార్టీ రాజన్ వర్ధంతి వేడుకలు..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో స్వర్గీయ పాటి రాజమ్ 32వ వర్ధంతి వేడుకలను, విగ్రహ కమిటీ కో కన్వీనర్ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజ్ వీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాపూర్ హాజరైనారు, వాళ్లు మాట్లాడుతూ, పాటి రాజం చేసినటువంటి సేవలు గంభీరావుపేట మండలంలో ఆ కాలంలో ప్రభుత్వ ఆసుపత్రి జూనియర్ కళాశాల, లింగన్నపేట గంభీరావుపేట మధ్య బ్రిడ్జి తీసుకొచ్చినటువంటి మహానీయుడు పాటీ రాజం ఆయన చేసిన సేవలు మరిచిపోలేము అని తెలిపారు

ఇట్టి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం మా అనాధ స్వఛరేద సంస్థ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మరియు పాటి రాజము గారి కుటుంబ సభ్యులు మరియు వార్డ్ మెంబర్లు గొల్ల సుశాంతిక రెడ్డి మల్ల రాజేనర్స్ అక్క పెల్లి బాలయ్య ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20



టేక్మాల్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మాజీ ఎంపీటీసీ నిమ్మ వాణి రమేష్ మహిళ కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో నాణ్యత లోపాలు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. నిరుపేదలకు నాణ్యమైన ఇళ్లను నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద సిపిఎం మహా ధర్నా 22న పెద్దఎత్తున పాల్గొనాలి

**– సిపిఎం సీనియర్ నాయకులు కారు ఉపేందర్ పిలుపు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఈ నెల 22వ తేదీ సోమవారం రోజున సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కారు ఉపేందర్ పిలుపునిచ్చారు. ఈ సందరరేగా 31వ డివిజన్ సుర్జిత్ నగర్‌లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను కాలనీవాసులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కారు ఉపేందర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం మరో పోరాటానికి సిద్ధమవుతోందన్నారు. న్యూ శాయంపేట ప్రాంతంలోని పలు కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. సుర్జిత్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో కోటి రూపాయలు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు కేవలం డ్రైనేజీ పనులే జరిగాయని, మిగతా అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమస్యలను అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినా స్పందన లేదని విమర్శించారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై నిర్వహించే మహా ధర్నాకు న్యూ శాయంపేట ప్రాంతంలోని అన్ని కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగ సదానందం, ధర్నా ప్రభాకర్, ఇనుముల వనమాల, నేరెళ్ల లక్ష్మి, జంపాల రమ, చెరుపల్లి సప్న, యన్ శారద, మాడిపెల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సెరప్ ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెరప్) ఆధ్వర్యంలో మహిళా సమైక్య ద్వారా ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్ కోసం స్థల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ డీఆర్‌డీవో రేణుక దేవి నేతృత్వంలో చేపట్టారు. మండల రెవెన్యూ అధికారి రియాజుద్దీన్ గతంలో సోలార్ ప్లాంట్ కోసం కేటాయించిన 16 ఎకరాల భూమికి సంబంధించిన హద్దులను సర్వేయర్ భాస్కర్ స్థలంలో చూపించారు. భూమి అనుకూలత, విద్యుత్ సదుపాయాలు, నీటి లభ్యత వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. సోలార్ ప్లాంట్ ఫీజిబులిటీపై వరంగల్ రూరల్ ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన డీఈ దానయ్య, ఏడీఈ రవి, ఏఈ సంపత్ కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బృందం పరిశీలన చేపట్టింది. అలాగే టీజీ రెడ్ కో అమలు సంస్థ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేందర్, ఫీల్డ్ ఇంజనీర్ నవీన్ కుమార్, డైనెర కంపెనీ సైట్ ఇంజనీర్ ముస్తఫా బృందం పాల్గొన్నారు. ఐబీ ఇరిగేషన్ శాఖ నుంచి ఏఈ సాయి రాజు కూడా హాజరయ్యారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ దాసు, మండల ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందరరేగా అడిషనల్ డీఆర్‌డీవో రేణుక దేవి మాట్లాడుతూ, మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ యూనిట్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించామని తెలిపారు. అన్ని శాఖల సహకారంతో అవసరమైన నివేదికలను సిద్ధం చేసి స్టేట్ ఆఫీస్‌కు పంపించి, పనులను వేగవంతం చేస్తామని వెల్లడించారు. స్థల పరిశీలన అనంతరం సోలార్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యమేనని అధికారులు ఆశాభావం వ్యక్తం చేసినట్లు మండల ఏపీఎం ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు సురేష్, నర్సయ్య, శ్రీలత, ఎంఎస్‌ఏ జయంతిక, ఆపరేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల వల్ల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ముభారక్ పూర్(ఏ) ప్రాథమిక పాఠశాల మార్కండేయ నగర్ లో మండల విద్యాధికారి ఎన్.శంకర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఊగే ఉయ్యాల జారుడు బండను ప్రారంభించడం జరిగిందని, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతోపాటు, ఆటలు ముఖ్యం, ఎందుకంటే విద్యార్థులకు ఆటలు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, ఆరోగ్యం మెరుగుపడుతుందని,జట్టు ఆటల వల్ల సహకారం, నాయకత్వ లక్షణాలు పెరుగుతయని మరియు క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు.పాఠశాల ఆవరణలో ఊగే ఉయ్యాల జారుడు బండను ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ప్రతిరోజు సమయసారణి అనుసరించి విద్యార్థులకు కొంత సమయాన్ని ఆటలకు కేటాయించాలని తెలిపారు. మార్కండేయ నగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతి గదిలో విద్యార్థులను విషయాలవారీగా పరిశీలించడం జరిగిందని, విద్యార్థులు ఎక్కువ మంది పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని హెచ్.ఎం కు తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు దయానంద్, పుష్పలత, ఉపాధ్యాయులు కిష్టయ్య, మల్లికార్జున్,బ్రహ్మంచారి, సిఆర్పి రాజేశ్వర్, అంగన్వాడి టీచర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కరీంనగర్ జిల్లా ఆదర్శం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి టీఎన్జీవోలు టీజీవోలు అభినందనలు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20



కరీంనగర్ జిల్లాలో ఇటీవల మూడు దశల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి టీఎన్జీవోల సంఘం, టీజీవోల సంఘాల తరఫున పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి కరీంనగర్ జిల్లాను ముందువరుసలో నిలిపిన జిల్లా యంత్రాంగం సమన్వయం ప్రశంసనీయమని టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీవోల జిల్లా అధ్యక్షుడు, జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీచరణ్ గౌడ్ పేర్కొన్నారు.ప్రజలకు గానీ, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలను దిగ్విజయంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, అరవింద్ రెడ్డి, గడ్డం సుధాకర్, ముప్పిడి కిరణ్ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ అరవింద్ సింగ్, అభినవ రెడ్డి, మహేందర్ రెడ్డితో పాటు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోటా రామస్వామి, కార్యదర్శి శంకర్ శ్రీనివాస్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాద్రి ప్రిథ్వీరాజ్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20

పటాన్చెరు నియోజకవర్గం, పరిధిలోని కర్దనూర్ గ్రామంలో పాస్టర్ మాథ్యూ బాబు గారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఫౌండేషన్ కో ఫౌండర్, పార్టీ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. ఈ సందరరేగా వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు



తెలియజేశారు. అలాగే క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రాంత ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, ఆనందం, సమ ృద్ధి కలగాలని ప్రార్థిస్తూ, ఇలాంటి వేడుకలు సమాజంలో సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ గారు చర్చి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. మెర్రీ క్రిస్మస్ హ్యాపీ న్యూ ఇయర్ (అడ్వాన్స్)

# సంగారెడ్డి లో సుందరయ్య భవన్లో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్న గౌడ్ ఆధ్వర్యంలో గీత కార్మికుల సమావేశం జరిగింది

- కల్లుగీత వ ృత్తి కి రక్షణ కల్పించాలి
- కల్లు దుకాణాలపై శాంపిల్ల పేరుతో ఎక్సైజ్ అధికారల దాడులు ఆపాలి
- కాంగ్రెస్ పార్టీ గౌడ్స్ కు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనేఅమలు చేయాలి.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20

ఈరోజు సంగారెడ్డి లోని సుందరయ్య భవనంలో కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం



ఆశన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా గ్రామాలలో నడుస్తున్న మద్యం బెల్టు షాపులపై చర్యలు తీసుకోకుండా ,ఇటీవల కాలంలో కల్లు దుకాణాలపై శాంపిల్ల పేరుతో విచ్చలవిడిగా దాడులు చేస్తూ కల్లుగీత కార్మికులను భయాందోళనకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే దాడులు ఆపాలని డిమాండ్ చేశారు , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న గీత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వెంటనే హామీలను అమలు చేయాలని, కల్లుగీత వ ృత్తి రక్షణకు చర్యలు చేపట్టాలని, బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించి కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఎన్నికలు ముగిసినందున ఇప్పటివరకు పెండింగ్ లోఉన్న లైసెన్సులను వెంటనే మంజూరు చేయాలని , పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న గీతా కార్మికులకు పెన్షన్ ను 4000/రూపాయలకు పెంచి ఇవ్వాలని వారు ప్రభుత్వంకు డిమాండ్ చేశారు సంగారెడ్డి జిల్లాలో 25 మంది గౌడ కులం కు చెందిన సర్పంచులు గెలవడం అభినందనీయమని గెలిచిన సర్పంచ్ అందరికీ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ తరఫున శు భాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారులి ఈ సమావేశంలో లిజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు క ృష? గౌడ్, రామా గౌడ్ నరసింహ గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# మాద్రి ప్రిథ్వీరాజ్ గారి కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రేమ, శాంతి సందేశం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, పటాన్చెరు పట్టణం శ్రీనగర్ కాలనీలోని మౌంట్ కల్వరి చర్చ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈరోజు చర్చ్ పాస్టర్ ప్రమోద్ గారు మరియు చర్చ్ సభ్యులు మాద్రి ప్రిథ్వీరాజ్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాద్రి ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, "క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి మరియు మానవత్వానికి ప్రతీక. యేసుక్రీస్తు బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు. ప్రతి ఒక్కరూ పరస్పర



గౌరవంతో, సోదరభావంతో జీవిస్తూ సమాజంలో ఐక్యతను పెంపొందించాలి" అని తెలిపారు. అనంతరం ప్రిథ్వీరాజ్ గారు క్రిస్టియన్ సోదర సోదరీమణులందరికీ ముందస్తుగా హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కటింగ్ నిర్వహించగా, చర్చ్ సభ్యులు క్రిస్మస్ గీతాలు ఆలపిస్తూ వేడుకను ఆనందోత్సాహాలతో జరిపారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారి జీవితంలో అన్నీ విజయాలు కలగాలని ప్రార్థన చేశారు. చివరగా ప్రత్యేక ప్రార్థనతో ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు శాంతియుతంగా ముగిశాయి. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ప్రేమ, ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు. మౌంట్ కల్వరి చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థిని చెయ్యి విరిగేలా కొట్టిన ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20

పరకాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆత్మకూరు గురుకులంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న నివేదిత అనే విద్యార్థిని చెయ్యి విరిగేలా విచక్షణ రహితంగా కొట్టిన ఉపాధ్యాయురాలిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ బృందం గురుకులాన్ని సందర్శించి బాధిత విద్యార్థిని పరామర్శించిన అనంతరం గురుకులం ముందు ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ, గ్రౌండ్లో గేమ్స్ ఆడుతున్న సమయంలో ఉపాధ్యాయురాలి మాట వినలేదన్న కారణంతో విద్యార్థిని నివేదితను తీవ్రంగా కొట్టడం అమానుషమన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో ఉండాల్సిన ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. ఘటన జరిగిన రోజే కాకుండా, మరుసటి రోజు మాత్రమే విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం మరింత బాధాకరమన్నారు. పరకాల గురుకులంలో రోజురోజుకు ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులతో వాష్రూములు, హాస్టల్ రూములు, క్లాస్రూములు కడిపించడం, మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం




వంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయమై ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించగా, విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. గత మూడు, నాలుగు నెలల క్రితం ఇదే గురుకులంలో ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనను గుర్తు చేస్తూ, ఇన్ని జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఆర్‌సీఓ, డీసీఓ, విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని, అలాగే విద్యార్థిని చెయ్యి విరిగేలా కొట్టిన ఉపాధ్యాయురాలిపై తక్షణమే సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యుడు పవన్ కుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.

- కె సత్య ప్రణయ్.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ కేంద్రం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జహీరాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్ గా కె సత్య ప్రణయ్ తమ పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన సుభాష్ రావు దేశ్ముక్ గతకాలం నుండి అనారోగ్యంతో సెలవుల్లో ఉండడంతో ఆయన స్థానంలో జహీరాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. కె సత్య ప్రణయ్కు మున్సిపల్ ఉన్నత అధికారులు సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం వలికి సన్మానించడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్న



ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు.

# ముందస్తు అప్రమత్తతతోనే నష్టాన్ని నివారించవచ్చు..

- ఆ దిశగా ముందు జాగ్రత్తలు చేపట్టాలి..
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20

ముందస్తు అప్రమత్తత ద్వారా మాత్రమే విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుక్కవాల్సిన చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి అన్ని జిల్లాల




కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "హెూ" సినిమా విడుదల శుభాకాంక్షలు ??

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 20

"హెూ" సినిమాలో హీరోగా నటించిన రఘు రామ్ గారు నటించిన చిత్రం ఈరోజు ప్రేక్షకుల ముందుకు రావడం ఎంతో ఆనందకరం. ఈ సందరరేగా నిన్న కార్యాలయంలో దేవేందర్ రాజు గారు మరియు మాద్రి ప్రిథ్వీరాజ్ గారిని



రఘు రామ్ గారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ భేటీ సందరరేగా సినిమా ఘన విజయం సాధించాలని మాద్రి ప్రిథ్వీరాజ్ గారు హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రఘు రామ్ గారి సినీ ప్రయాణం మరిన్ని విజయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కథ, భావోద్వేగాలు, ప్రేమకు ప్రాధాన్యం ఇచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల మనసులను తాకాలని కోరుకుంటున్నాం.

# వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట

- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి
- పెరిగిన కాలేజీలకు అనుగుణంగా హెల్త్ యూనివర్సిటీ బలోపేతం
- యూనివర్సిటీ డిజిటలైజేషన్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టంపై కీలక ఆదేశాలు
- సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

సంగారెడ్డి జిల్లా/నమస్తే మేకార్తి

దినపత్రిక డిసెంబర్ 20

రాష్ట్రంలో వైద్య విద్య నాణ్యతను మరింత మెరుగుపరచడం, పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యతనివ్వడమే లక్ష్యంగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం సచివాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రమేశ్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ నాగార్జున రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల పనితీరు, విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యా బోధన నాణ్యతపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.



కేవలం వైద్యులుగా పట్టా పుచ్చుకోవడమే కాకుండా, విద్యార్థులు పరిశోధనా రంగంలోనూ రాణించేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. వైద్య విద్య ప్రమాణాలను పెంచడం ద్వారానే మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించగలమని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై నియమించిన ఎంసీఎంసీ(మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ) కమిటీలు ప్రతి నెలా నివేదికలు ఇవ్వాలని సూచించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. దీనివల్ల నిరుపేద విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య అందుబాటులోకి రావడంతో పాటు, ప్రభుత్వ హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ వైద్యుల సేవలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే, ప్రస్తుత మెడికల్ పీజీ అడ్మిషన్ల ప్రక్రియపైనా సమావేశంలో చర్చించారు. మెడికోలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల సంఖ్య గణనీయంగా పెరిగింది. పెరిగిన కాలేజీలు, యూజీ, పీజీ సీట్ల సంఖ్యకు అనుగుణంగా కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీలో పరి

